సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

- వినూత్న రీతిలో మెడికోల అవగాహన
- సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడిన వారిమవుతామని సందేశం


ఎన్టీఆర్ చౌరస్తాలో డ్యాన్స్ చేస్తున్న మెడికోలు

నిజామాబాద్‌నాగారం: సీపీఆర్ వారోత్సవాల్లో భాగంగా నిజామామాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ మెడికోలు నగరంలో ఎన్టీఆర్ చౌరస్తాలో మంగళవారం వినూత్న రీతిలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డ్యాన్స్‌లు చేస్తూ, పాటలు పాడుతూ సీపీఆర్ చేసే పద్ధతులను వివరించారు. ఈకార్యక్రమాన్ని వాహనాల్లో వెళ్లే ఆసక్తిగా తిలకించారు. ఈసందర్భంగా మెడికోలు మాట్లాడుతూ అత్యవసర సమయంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడిన వారిమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని సందేశమిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్, ప్రొఫెసర్లు డాక్టర్ జలగం తిరుపతిరావు, డాక్టర్ నాగమోహన్, విజయ్‌కిషోర్ విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా ఎపిడెమిక్ సెల్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ వెంకటేష్ అన్నారు.మంగళవారం డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామ శివారులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో సీపీఆర్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ నెల 13 నుంచి 17వరకు జిల్లా వ్యాప్తంగా సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి రోజు వ్యాయామం, నడక, మంచి అలవాట్లు, పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ టి.నళిని, జిల్లా ఆరోగ్య బోధకులు వేణుగోపాల్, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ తహీమీనా, ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, రాజేందర్, ఎంఎల్‌హెచ్‌పీ మాలెహా సుల్తానా, వెంకట్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, వనిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.


సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న మెడికో


సుద్దపల్లిలో డాక్టర్ వెంకటేష్ ..

క్లుప్తంగా

చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు గొప్ప బహుమతి



ఖలీల్ వాడి: చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బహుమతిమని భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, జీజీ కాలేజీ ప్రిన్సిపాల్ రాంమోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కాలేజీలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయంలో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్ సీసీ ఆఫీసర్ డాక్టర్ ఎం రామస్వామి, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ రషీద్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ డీడీ విజయ్‌కుమార్ రాథోడ్‌కు అభినందనలు



సుభాష్‌నగర్: జిల్లా భూగర్భ గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఇటీవల పదోన్నతి పొందిన విజయ్‌కుమార్ రాథోడ్‌కు క్రషర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం అభినందనలు తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు పోచారం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు చిటికెల చిన్నారెడ్డి, తిరుమలరావు, నాయకులు శంకర్, గంగాధర్, సంజీవ్‌రెడ్డి, పత్తి రాం, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



నిజామాబాద్ రూరల్: నగరంలోని రఘునాథ రామాలయంలో మంగళవారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పునర్వాసు నక్షత్రం సందర్భంగా సీతారామచంద్రుల కల్యాణం చేపట్టారు. కల్యాణ దాతలుగా ఉమారాణి శ్రీనివాస్, దంపతులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గాయకుడు రామాచారికి సన్మానం



నిజామాబాద్ రూరల్: ప్రముఖ గాయకుడు (ప్లే బ్యాక్ సింగర్ అండ్ లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు) రామాచారిని జిల్లా శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నగరంలోని చక్రం గుడి దేవాలయంలో సంఘ అధ్యక్షుడు సేనాపతి వేణుగోపాలచార్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రీధరాచార్య సన్మానించారు. శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు అందిస్తానని రామాచారి అన్నారు. ఉపాధ్యక్షులు కలకుంట్ల నరసింహమూర్తి, రామాచారి, వినోద్ కుమార్, నాగరాజు చార్య, హగ్రీవాచార్య,, నరసింహమూర్తి, మధుసూదనాచార్య,, మాధురి, జాగృతి హర్షిని తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,33,500	వెండి(కిలో)	2,05,000
22 క్యారెట్స్	1,22,285		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	32	గాజరుగడ్డ	60	120
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	80
జీరకాయ	60	120	దోసకాయ	30	60
దొండకాయ	50	100	ఆలుగడ్డ	30	60
జెర్మినుకాయ	100	180	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	80
వంకాయ	50	100	బీట్‌రూట్	40	80
పాలకూర	60	120	కరివేపాకు	40	80
మెంతికూర	80	160	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	140	చిక్కుడుకాయ	80	160
పుదీనా	60	120	గోరుచిక్కుడు	80	160
క్యాప్సికం	60	120			

-సుభాష్‌నగర్

పోలీస్‌స్టేషన్లలో ఓపెన్ హౌస్


ధర్పల్లిలో విద్యార్థులకు వివరిస్తున్న ఎస్సై కల్యాణి


సిరికొండలో వివరిస్తున్న ఎస్సై రామకృష్ణ

సిరికొండ/ధర్పల్లి: : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ధర్పల్లి, సిరికొండ పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎస్సైలు కల్యాణి, రామకృష్ణ పాఠశాల విద్యార్థులకు పోలీసు అమర వీరుల త్యాగాలను వివరించారు. స్టేషన్‌లోని ప్రతి విభాగం గురించి తెలిపారు. రిసెప్షన్, పోలీస్ లాక్ అప్, రికార్డులు, క్రైమ్ సెక్షన్‌ల పనితీరు అంశాలను విద్యార్థులకు వివరించి, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. 100, 102 సేవలు, మహిళల రక్షణలో పోలీసుల పాత్రను తెలిపారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్త వహించాలి


అవగాహన కల్పిస్తున్న డిచ్‌పల్లి సీఐ వినోద్

డిచ్‌పల్లి: విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ మోసాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డిచ్‌పల్లి సీఐ వినోద్ సూచించారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు 'సైబర్ నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలపై' మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వినోద్ మాట్లాడుతూ.. ఇటీవల సైబర్ నేరాలకు గురై ప్రజలు తమ డబ్బులు నష్టపోతున్నారని అన్నారు. మైనర్లు వాహనాలను నడపవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు హెల్మెట్ ధరించాలని సూచించారు ఈ దీపావళికి ప్రతి విద్యార్థి తమ తండ్రికి కానీ అన్నయ్యకు కానీ ఒక హెల్మెట్ ను బహుమతిగా ఇవ్వాలని సీఐ వినోద్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహమ్మద్ షరీఫ్, మోడల్ స్కూల్ హెచ్ఎం దశరథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంద్ విజయవంతం చేయాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘాల నాయకులు

నిజామాబాద్ నాగారం: రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 18న బీసీ బంద్ ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ చైర్మన్ పోతనకర్ లక్ష్మీనారాయణ అన్నారు మంగళవారం నగరంలోని గీత భవన్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు, ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం కావడానికి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు, ఆటో, క్యాబ్ యూనియన్లు, కార్మిక సంఘాలు తమ మద్దతు తెలపాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజ్, కో కన్వీనర్ మాస్టర్ శంకర్, అంబదాస్ రావు,బూరుగలా వినోద్, ఎనుగుందుల మురళి,నవతే ప్రతాప్, అమందు విజయ్ కృష్ణ, చింతకాయల రాజు, కస్తూరి కృష్ణ, బొట్టు వెంకటేష్, ఇందల్వాయి కిషన్ బీసీ నాయకులు, కుల సంఘాల ప్రతనిధులు పాల్గొన్నారు.

పలువురికి వినతులు

బీసీ బంద్ విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. మంగళవారం నగరంలోని కేర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.నరాల సుధాకర్ తో పాటు బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగ కిషన్, కరిపె రవీందర్, దర్శనం దేవేందర్, సత్య ప్రకాష్, కొయ్యాడ శంకర్, శ్రీలత, చంద్రమోహన్, విజయ్, బసవసాయి, వాసం జయ, రుక్మిణి, బాలన్న తదితరులు పాల్గొన్నారు. బీసీ బందుకు సహకరించాలని జిల్లా హోల్ సేల్ క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కన్న శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాలె మురళీని, అలాగే విద్యా సంస్థలకు సంబంధించి ట్రస్మా అధ్యక్షులు జయసింహాగౌడ్‌ను కలిసి బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వినతిపత్రం సమర్పించారు.

బీసీ జేఏసీ ప్రతినిధిగా గంగారాజు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లాలో బీసీ సంఘ నాయకులందరూ ఒక్కటై జేఏసీగా ఏర్పడిన విషయం తెలిసిందే. మంగళవారం నగర పద్మశాలి సంఘం నుంచి కస్తూరి గంగరాజుని ప్రతినిధిగా పంపిస్తూ బీసీ జేఏసీ చైర్మన్ పోతనకర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కో కన్వీనర్ బొబ్బిలి నరసయ్య , నగర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎనుగందుల మురళి , మాజీ కార్పొరేటర్ మాస్టర్ శంకర్ , చింతకాయల రాజు, బొట్టు వెంకటేష్, వినోద్, కస్తూరి కృష్ణలున్నారు.

జిల్లాలో బీసీ జేఏసీ చైర్మన్లను నియమించలేదు

- జీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ కో చైర్మన్ రాజారామ్‌యాదవ్

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో బీసీ జేఏసీ చైర్మన్లు ఎవరిని నియమించలేదని జేఏసీ రాష్ట్ర కమిటీ కో చైర్మన్‌రాజారామ్ యాదవ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. బీసీ బంద్‌ను అందరం కలిసి జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల బీసీ జేఏసీ చైర్మన్ లను ఈ నెల 18న తర్వాతే నియామకం చేస్తామని తెలిపారు.

రిజర్వేషన్ల సాధనకు ఇందల్వాయి మండల బీసీ సంఘాల జేఏసీ ఏర్పాటు

ఇందల్వాయి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు ఇందల్వాయి మండల బీసీ సంఘాల జేఏసీని మంగళవారం ఏర్పాటు చేశారు. బీసీ సంఘాల నాయకులు మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో సమావేశమై జేఏసీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన పులి సాగర్, కార్యదర్శిగా తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన మేకల క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులుగా అన్నారం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా అరెటి రఘు,గొల్ల శ్రీనివాస్, సామాల రాజేశ్వర్‌లు ఎన్నికయ్యారు. బీసీ రిజర్వేషన్ల సాధన, బీసీ సంఘాల ఐక్యతకు జేఏసీ కృషి చేస్తుందని సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరైన జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు.

'కాంగ్రెస్ బాకీ కార్డు'ను ఇంటింటికీ తీసుకెళ్లాలి


కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేస్తున్న బాజిరెడ్డి జగన్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కాంగ్రెస్ బాకీ కార్డును ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తన నివాసంలో నియోజకవర్గంలో అన్ని మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల పాలనలో అన్నివర్గాల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో గ్రామాల్లోకి వచ్చే ఎమ్మెల్యేలు, మంత్రులు, నియోజకవర్గ నాయకులను ప్రజలు నిలదీసి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీకి నాయకులు లేరని ఆరోపించారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. సమావేశంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రావు, చింత మహేష్, ముత్యంరెడ్డి, లక్ష్మీనర్సయ్య, మీసాల మధుకర్, మొచ్చ శ్రీనివాస్, బాజిరెడ్డి రమాకాంత్, కుంచాల రాజు, భూమయ్య, దేవేందర్, ఆకుల తిరుమల్, అన్నం సాయిలు, గోపాల్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, రాంగోపాల్‌రెడ్డి, సుమన్, ఈగ నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ మహాసభల లోగో ఆవిష్కరణ


లోగో ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్: దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బోధన్ ఎమ్మెల్యే నివాసం వద్ద ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాలుగో మహాసభల లోగోను ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో నవంబర్ 20,22 తేదీల్లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు జరగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులు రాజకీయాల్లోకి వచ్చి అవినీతి, అన్యాయాలపై ఉద్యమించాలని, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ పోరాటాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజిరెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నగేష్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు సుధాకర్, అంజలి, కుషాల్,సుభోద్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలకు ఎంపిక



జక్రాన్‌పల్లి: అండర్14 కబడ్డీ బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి క్రీడపోటీలకు జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని హర్షిత ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం లింగన్న తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ న్యాయశాస్త్ర విభాగంలో (లా కోర్సులలో) మిగిలిపోయిన సీట్ల భర్తీకి వెంటనే స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెయూ ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ సంజీవ్ మాట్లాడుతూ.. మిగిలిపోయిన సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తే గ్రామీణ, పేద విద్యార్థులకు న్యాయ విద్యను అందించిన వారవుతారని పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ కోకన్వీనర్ చందు, వర్సిటీ నాయకులు రవి, రషీద్, తపన్, సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలి



విద్యార్థికి మెడలో మెడల్ వేసిన డాక్టర్ రామాచారి

ఖలీల్‌వాడి: తల్లిదండ్రులు, గురువుల మాట విని ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అని ప్లేబ్యాక్ సింగర్ అండ్ లిటిల్ మ్యూజిషియన్ష్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కె రామాచారి అన్నారు. మంగళవారం నగరంలోని ముబారక్ నగర్‌లోని మంగళవారం విజయ్ పాఠశాల 45 వ టాలెంట్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె రామాచారి, గౌరవ అతిథిగా గీత రచయిత అండ్ జాతీయ చలనచిత్ర అవార్డు గ్రహీత కాసర్ల శ్యాం, గౌరవ అతిథిగా రచయిత్రి, సంపాదకురాలు, నటి, శాస్త్రీయ నృత్యకారిణి సరస్వతి కరావడి, విజయ్ విద్యాసంస్థల కార్యదర్శి అమృతలత లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి టాలెంట్ షో ను ప్రారంభించారు. విజయ్ హై స్కూల్ 45 వ టాలెంట్ షో సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాను చదివిన పాఠశాలను, టీచర్లలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు 2025–26 సంవత్సరానికి అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా పురస్కారాలను అందించారు. అనంతరం ముఖ్య అతిథులను విజయ్ పాఠశాల తరపున మెమెంటో, శాలువాలతో సత్కరించారు.పాఠశాల కార్యదర్శి అమృతలత, రమాదేవి, లలిత దేవి, విజయ భారతి, విజయ లక్ష్మి, మధు, కరస్పాండెంట్ ప్రభాదేవి, అకాడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపల్ విజేత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అడవుల రక్షణలో విధులను నిర్లక్ష్యం చేయొద్దు


ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న విజిలెన్స్ డీఎఫ్‌వో రాజశేఖర్

సిరికొండ: అడవులు ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర విజిలెన్స్–2 డీఎఫ్‌వో ఎస్ రాజశేఖర్ సిబ్బందిని ఆదేశించారు. సిరికొండ అటవీ శాఖ రేంజ్ పరిధిలోని రావుట్ల సెక్షన్ చింతల్ తండా, మెట్టు తండా, జంగిలోడి తండా, నడ్మితండా అటవీ ప్రాంతంలో అడవులు ఆక్రమణకు గురయ్యాయా అని ఆయన మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. అడవుల ఆక్రమణపై నమోదైన కేసులపై ఆయన ఆరా తీశారు. అడవుల రక్షణలో విధులను నిర్లక్ష్యం చేయవద్దని ఆయన సిబ్బందిని ఆదేశించారు. తనిఖీ బృందంలో ఎఫ్ఆర్‌వో వీరేశం , సిరికొండ రేంజర్ రవీందర్, డీఆర్వో శశిధర్, బీట్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి


చంద్రశేఖర్‌కాలనీలో సీమంతం చేస్తున్న సిబ్బంది


సీతారాంనగర్ కాలనీలో..

నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో సౌందర్య అన్నారు.పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా చంద్రశేఖర్ కాలనీ, సీతారంనగర్‌కాలనీ సెక్టార్ల పరిధిలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులు అన్నప్రాసన, అక్షరాభాస్యాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర్ కాలనీ ఆస్పత్రి డాక్టర్ అరవింద్ , హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, పోషణ అభియాన్ లక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ నవ్య, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

సూపర్ బ్రెయిన్‌పై విద్యార్థులకు అవగాహన

ఇందల్వాయి : మండలంలోని తిర్మన్‌పల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 'సూపర్ బ్రెయిన్ యోగా' అనే అంశంపై మంగళవారం గుంజీళ్ల అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్ రావు కార్యశాల నిర్వహించినారు. ఈ కార్యశాలలో అందె జీవన్ రావు సూపర్ బ్రెయిన్ యోగా' ప్రాముఖ్యతను వివరించారు.గుంజీళ్లు తీయడాన్ని శిక్షగా కాకుండా శిక్షణగా పరిగణించాలన్నారు. విద్యార్థినులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్,ఉపాధ్యాయినులు అందె జీవన్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు.

అనాథ శవాలకు అంత్యక్రియలు

నిజామాబాద్ నాగారం: నగరంలోని దేవి థియేటర్ పక్కన గల సార్వజనిక్ శ్మశాన వాటికలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని రెండు అనాధ శవాలకు మంగళవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ , ఒకటో టౌన్ పోలీస్ సిబ్బంది అనుమతితో అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, కోశాధికారి జయదేవ్ వ్యాస్, దర్శనం రాజు, మద్ది గంగాధర్, రవి,నరేష్ రెడ్డి, 1వ టౌన్ పోలీస్ సిబ్బంది రాజ్ గోపాల్ పాల్గొన్నారు

నిశిత స్కూల్‌కు సీబీఎస్ఈ అనుమతి

ఖలీల్‌వాడి: నగరంలోని నిశిత స్కూల్‌కు డిల్లీ సీబీఎస్ఈ బోర్డు అనుమతి ఇచ్చినట్లు నిశిత విద్యాసంస్థల ప్రతినిధులు తెలిపారు. నిశిత విద్యా సంస్థలు గత 31 ఏళ్లుగా విశిష్టమైన విద్యాసేవలను అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

సీఐటీయూలో చేరిక



నిజామాబాద్ సిటీ : నగరశివార్లలోని రైసు మిల్లుల్లో పనిచేసే బార్దాన్ కార్మికులు సీఐటీయూలో చేరారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహానా కార్మికులను యూనియన్‌లో చేర్చుకుని మాట్లాడారు. రాము, ఇమామ్, విజయ్‌టజు, అబ్దుల్ కేధరమ్మ, భాస్కర్, అజయ్, మనోజ్, శోభా భాయ్, గుడ్డు, లాల్ సింగ్, బి ప్రసాద్, రింక్ బోటి, లాల్ సింగ్, విజయ్, గులాబ్ చంద్ , రింకు కార్మికులు రేఖ, సునీత, విజయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్‌లో రాణిస్తున్న జిల్లా క్రీడాకారులు

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ లీగ్ పోటీలో జిల్లా క్రీడాకారులు ఉత్సాహంగా రాణిస్తున్నారు. మంగళవారం నిజామాబాద్ వర్సెస్ భగవతి జట్ల మధ్య పోటీ జరిగింది. ఇందులో టాస్ గెలిచి నిజామాబాద్ జట్టు బ్యాటింగ్ చేయగా 73ఓవర్లలో 425 పరుగులు చేసి మొదటి రోజు 3వికెట్లు కోల్పోయింది. ఇందులో అజిత్ రాజా 216 బంతుల్లో 233 పరుగులు చేయగా, విక్రాంత్ 128 బంతుల్లో 114 పరుగులు చేసి రాణించారు. అజిత్ రాజా 233 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. దీంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రసేన్‌రెడ్డి, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ఆర్గనైజర్ సురేష్‌బాబులు ప్రత్యేకంగా డబుల్ సెంచరీ, సెంచరీచేసిన క్రీడాకారులను అభినందించారు.